# ప్రొ. జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం
## వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం
## వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్
## రాష్ట్ర రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

తేది:16.09.2020(బుధవారం ఉదయం) వరకు

<u>బులెటిన్ నెం . XXXI/73/2020</u> <u>తేది:11.09.2020</u>

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 30-36 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 22-27 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి మరియు ఆ తరువాత 16-22 సెప్టెంబర్ వరకు సాధారణ వర్షపాతం నమోదయ్యే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 31-36 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 22-26 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు**

- గత రెండు వారాలలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు మాత్రమే కురిసాయి మరియు రాబోవు ఐదు రోజులలో కూడా రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నందున వర్షాధార పంటలలో అంతరకృషి చేసుకోవాలి.

**వరి**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో, వరిలో బాక్టీరియా ఎండాకు తెగులు సోకుటకు అనుకూలం, తొలిదశ వ్యాప్తి నివారణకు, మురుగు నీటిని తీసివేసి 0.4 గ్రా. అగ్రిమైసిన్ లేదా 0.2 గ్రా. ప్లాంటోమైసిన్ మందును ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో తాటాకు తెగులు మరియు కాండంతొలుచు పురుగు ఆశించుటకు అనుకూలం. పురుగు మరియు తెగులు గమనించినట్లయితే, నివారణకు

  **తాటాకు తెగులు**

  – 2 మి.లీ. ప్రోఫినోఫాస్ లేదా 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

  **కాండంతొలుచు పురుగు**

  – 10 కిలోల కార్బోఫురాన్ 3G గుళికలు లేదా 4 కిలోల ఫోరేట్ గుళికలను నాటిన 15-20 రోజుల తరువాత ఎకరా పొలంలో వేసుకోవాలి.

**మొక్కజొన్న**

- మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించినట్లుగా గమనించడమైనది. నివారణకు,

- విషపు ఎర తయారు చేసుకోవడానికి గాను 10 కిలోల వరి తవుడులో 2 కిలోల బెల్లంను కలిపి 2-3 లీ నీటిని చేర్చి సుమారు 24 గంటల పాటు పులియనిచ్చి మరుసటిరోజు 100 గ్రా. థైడికార్బ్ ను కలుపుకొని ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలుగా చేసి మొక్క సుడులలో వేసుకోవాలి.
- ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా. లేదా క్లోరాన్‌ట్రినిలిప్రోల్ 0.4 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ఎర్వినియ ఎండు తెగులు ఆశించడానికి అనుకూలం, నివారణకు 100 కీలోల వేప పిండి మరియు 4 కీలోల బ్లీచింగ్ పౌడర్ కలిపి పొలమంతా చల్లుకోవాలి.

**ప్రత్తి**

- ప్రస్తుత బెట్ట పరిస్థితులలో ప్రత్తిలో గూడు మరియు పూత రాలుటకు అనుకూలం, నివారణకు, 2 మీ.లి. ప్లానోఫిక్స్ మందును పది లీటర్ల నీటికి కలిపి పది రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- ఆకుమచ్చ తెగులు మరియు రసం పీల్చే పురుగుల నివారణకు 1 గ్రా. కార్బెండజిమ్ మరియు 0.3 గ్రా. ఫ్లోనికామిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో గులాబి రంగు పురుగు ఆశించడమైనది. పురుగు ఉనికిని గమనించడానికి ఎకరానికి 4 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకొని వరుసగా 3 రోజులు 7-8 తల్లి రెక్కల పురుగులు గమనించినట్లయితే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. నివారణకు, 1.5 గ్రా. థయోడికార్బ్ లేదా 2 మి.లీ. క్లోర్ పైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో ఆకులు ఎర్ర బడడం గమనించడమైనది. నివారణకు, 10 గ్రా. మేగ్నిసియం సల్ఫేట్, 10 గ్రా. యూరియా మరియు 1.5 గ్రా. బోరాక్స్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కంది**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కందిలో పైటోఫ్తోరా ఎండు తెగులు ఆశించడానికి అనుకూలం, తెగులు గమనించిన చోట నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సీ-క్లోరైడ్ మందును ఒక లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్ళను పూర్తిగా తడిపి తెగులు వ్యాప్తి నివారించుకోవాలి.

**సోయాచిక్కుడు**

- ప్రస్తుత బెట్ట పరిస్థితులలో సోయాచిక్కుడులో 5 గ్రా. మల్టి-కె ను ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి .
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు సోయాచిక్కుడులో ఆకుమచ్చ తెగులు ఆశించడానికి అనుకూలం, నివారణకు 2.5 గ్రా. కార్బెండజి మ్ + మాంకోజెబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు సోయాచిక్కుడులో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు 1.5 గ్రా. థయోడికార్బ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు సోయాచిక్కుడులో పల్లాకు తెగులు గమనించడమైనది. నివారణకు 1.5 గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కూరగాయలు**

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కూరగాయల పంటలలో ఆకుమచ్చ తెగులు సోకుటకు అనుకూలము. తెగులు నివారణకు 1 గ్రా. కార్బెండజిమ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

**పశుపోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు
  - కోళ్ళలో కొక్కెర తెగులు, గొర్రెలలో చిటుకు, మశూచి వ్యాధి మరియు PPR
  - ఆవులు మరియు గేదేలలో గొంతువాపు వ్యాధి, గొంతు మరియు గాలికుంటు వ్యాధి, సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం 040-24016901

**PROFESSORJAYASHANKARTELANGANASTATEAGRICULTURALUNIVERSITY**

**Agro Climate Research Centre (ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**
**WEATHER BASED AGRO ADVISORIES FOR THE PERIOD ENDING 16.09.2020 (Till Wednesday morning)**

**BulletinNo.XXXI/73/2020** **Dt:11.09.2020**

During the last three days light rains occurred at isolated places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 30-36$^{0}$C and 22-27$^{0}$C respectively. As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains very likely to occur at most places over different parts of the state during the next five days and **region is likely to receive normal rainfall during subsequent one week 16-22 September.** The maximum and minimum temperatures are likely to range between 26-35$^{0}$C and 21-26$^{0}$C respectively.

**WEATHER BASED AGRO-ADVISORIES**

- During the last two weeks light to moderate rains occurred at isolated places over different parts of the State and as per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains very likely to occur at most places over different parts of the state during the next five days. Therefore farmers are advised to take up intercultivation activities in rainfed crops.

**Rice**

- Prevailing weather conditions are congenial for the incidence of Bacterial Leaf Blight in rice. To control the spread of the disease, spray Agrimycin @ 0.4 g or Plantomycin @ 0.2 g per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Hispa and Stem borer in rice. If incidence is noticed, to control

**Hispa**

- Spray Profenophos @ 2ml or Chlorpyriphos @ 2.5 ml per liter of water.

**Stem Borer**

- Apply Carbofuran 3G @ 10kg or Phorate @ 4 kg per acre at 15-20 days after transplanting.

**Maize**

- Incidence of Fall army worm (*Spodoptera Frugiperda)* is noticed in Maize crop. To control,
  - Poison baiting with Thiodicarb (mix 10kg rice bran + 2 kg jaggery + 2-3 liters of water; keep the mixture for 24 hours to ferment and add 100 g Thiodicarb just half an hour before the application in the field). The bait application should be done into the whorl of the plant.
  - Spray Emamectin benzoate @ 0.4 g or Chlorantriniliprole @ 0.4 ml per liter of water into the whorl of the plant.

- Incidence of Erwinia Rot is noticed in Maize crop. To control, spread Neem Cake @ 100 kg per acre and Bleaching powder @ 4 kg per acre uniformly over the field.

**Cotton**

- Prevailing dry weather conditions are congenial for incidence of square and flower drop in cotton, spray Planofix @ 2 ml per 10 liter of water twice at 10 days interval.
- Prevailing weather conditions are congenial for the incidence of Leaf spot and Sucking Pests in cotton. To control, spray Carbendazim @ 1 g and Flonicamide @ 0.3 g per liter of water.
- Incidence of Pink Boll Warm is noticed in Cotton. To monitor install 4 Pheromone traps per acre and control measures may be taken up after observing 7-8 adults insects for consecutive three days. To control, spray Thiodicarb @ 1.5 g or Chlorpyriphos @ 2 ml per liter of water.
- Reddening of leaves is observed in Cotton. To control, spray Magnesium @ 10g, Urea @ 10g and Borax @ 1.5 g per liter of water.

**Redgram**

- Prevailing weather conditions are congenial for incidence of Phytophthora Wilt in Redgram. To control, soil drenching with Copper-Oxy-Chloride @ 3 g per liter of water.

**Soybean**

- Farmers are advised to take up spraying of Multi K @ 5 g per liter of water in Soybean.
- Prevailing weather conditions are congenial for the incidence of
    - Leaf Spot disease in Soybean. To control, spray Carbendazim + Mancozeb @ 2.5 g per liter of water.
    - Spodoptera in soybean. To control spray Thiodicarb @ 1.5 g per liter of water.
    - Yellow Mosaic Virus in Soybean. To control spray Acephate @ 1.5 g per liter of water.

**Vegetables**

- If incidence of sucking pests is noticed in vegetables. To control, spray Dimethoate @ 2 ml or Acephate @ 1.5 g per litre of water.
- Prevailing weather conditions are congenial for incidence of Leaf Spot diseases in Vegetables. To control, spray Carbendazim @ 1 g or Propiconazole @ 1 ml per liter of water twice at 15 days interval.

**Cattle and buffaloes**

- Prevailing weather conditions are congenial for the occurrence of
    - Ranikhet disease in poultry, ET, sheep pox and PPR in Sheep
    - Hemorrhagic Septicemia, Foot and mouth disease in cattle and Buffaloes. To prevent the diseases, vaccinate the animals

**Principal Scientist (Agro)& Head**
**Agro Climate Research Centre (ACRC),**
**PJTSAU,Rajendranagar,Hyd-30.**